మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి, డిసెంబర్ 23 : మండలంలో అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పుట్టల సునీత అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలకు అధికారులు వెంటనే పనులు పూర్తి చేసి పంపాలని ఆదేశించారు. అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేస్తూ సామాన్యులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుం డా పనులు చేయాలని సూచించారు. అనంతరం సర్వ సభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తమ నివేదికలను తీసుకొచ్చి చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, జడ్పీటీసీ మంగమ్మ, వైస్ ఎంపీపీ గోవర్ధని, సూపర్‌వైజర్ నరసింహా, ఏఓ రుషేంద్రమణి, పశువైద్యాధికారి సం దీప్, ఆర్‌అండ్‌బీ ఏఈ ఆదినారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చిన్నినాయక్ పాల్గొన్నారు.

రైతులకు సమస్యలు ఉంటే తెలపండి

గోట్టిముక్కల ప్రాజెక్టును సందర్శించి వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

దేవరకొండ, డిసెంబర్ 23: రైతులకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం గొట్టిముక్కల ప్రాజెక్టు రిజర్వాయర్‌ను పరిశీలించారు. రిజర్వాయర్ సామర్థ్యం ఎంత ఉందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి సంపూర్ణంగా మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. రిజర్వాయర్‌లో నీటి నిల్వ ఉన్న వివరాలను నీటిపారుదల శాఖ అధికారులు జేసీకి మ్యాప్ ద్వారా వివరించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీరాములు, ఆర్ఐ వెంకట్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులున్నారు.

నక్కలగండి కట్ట పరిశీలన

చందంపేట: మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామ పరిధిలోని నక్కలగండి కట్టను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా నక్కలగండి కట్ట నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నక్కలగండి కట్ట నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులతో త్వరలోనే సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. నక్కలగండి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ రాములు, ఆర్ఐ నజీర్ తదితరులున్నారు.

జాతీయ సెమినార్‌కు పెర్కకొండారం ఉపాధ్యాయుడు

శ్రీనివాస్

శాలిగౌరారం, డిసెంబర్ 23 : మండలంలోని పెర్కకొండారం గ్రామ జడ్పీహెచ్ఎస్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గెండల శ్రీనివాస్‌కు హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్‌లో జనవరి 17నుంచి 20 వరకు నిర్వహించే నేషనల్ సైన్స్ టీచర్ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి ఆహ్వానం అందినట్లు తెలిపారు. ప్రతిష్ఠాత్మక సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనే అవకాశం శ్రీనివాస్‌కు రావడంపై హెచ్ఎం మందుల సైదులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐపీసీ 304 యాక్ట్‌లో వైద్యులకు ఉపశమనం అభినందనీయం

- ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీహెచ్.పుల్లారావు

నీలగిరి, డిసెంబర్ 23 : వైద్యం వికటించి రోగి మరణిస్తే హత్యా నేరంగా పరిగణించి నమోదు చేసే ఐపీసీ 304 యాక్ట్‌లో వైద్యులకు ఉపశమనం కల్పించడం అభినందనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీహెచ్ పుల్లారావు అన్నారు. ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ భవన్‌లో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే ప్రతి ప్రజాఆరోగ్య విధి విధానాలు, వాటిని అమలులో ఐఎంఏ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కేంద్రం నూతనంగా తెచ్చిన యాక్టు 304లో సవరణతో డాక్టర్లకు చాలా ఉపశమనం లభించిందన్నారు. రోగులకు మంచి వైద్య సేవలు అం దించే అవకాశం ఉందని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు అనితారాణి అధ్యక్షత వహించిన సమావేశంలో ఆర్.రమేశ్, వైద్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
800 Sq.Yds (120x60 feet) East facing 30 feet Road, prime location, Near Nalgonda public school, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు కలదు. సంప్ర॥6303025110, 9888808442.
NLG-310842

WATER PROOFING
★సైడ్‌వాల్స్, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంక్స్, సంప్స్, స్విమ్మింగ్ పూల్స్, ఎటువంటి బిల్డింగ్ లీకేజీ అయినా నాణ్యమైన కెమికల్స్‌తో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. 10 సం॥లు గ్యారంటీ ఇవ్వబడును. పెయింటింగ్ వర్క్, ప్లంబింగ్ వర్క్ చేయబడును. Ph: 9494209227.
NT-314382

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

LAND FOR SALE
★RRR రోడ్‌కి 1 కి.మీ. దూరంలో గ్రా॥ కోనపురం, మం॥ తుర్కపల్లి, జి॥ యాదాద్రి (1.13 ఎకరాల ల్యాండ్) వ్యవసాయ భూమి అమ్మకం కలదు. సంప్రదించండి: 9700223688.
NT-319211

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతితో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మిర్యాలగూడ: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | హుజూర్‌నగర్: 9182777638

వైభవంగా ముక్కోటి ఏకాదశి

- జిల్లావ్యాప్తంగా వైష్ణవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఉత్తర ద్వారంలో స్వామి వారి దర్శనం

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, డిసెంబర్ 23 : పండితుల వేద మంత్రోచ్చారణలు, భక్తజనుల జయ జయ ధ్వానాల మధ్య వైకుంఠ(ముక్కోటి) ఏకాదశిని జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని సీతారామచంద్రుడు, మహా విష్ణువు, లక్ష్మీనరసింహ స్వామి ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్తర ద్వారం గుండా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో రాకతో ఆలయ ప్రాంతాలు హరి, గోవింద నామస్మరణలతో మార్మోగాయి. అనంతరం చిన్నజీయర్ స్వామి శిష్యుడు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి తిరుప్పావై ప్రవచనాలు చేశారు. వేడుకల్లో ఆలయ ఈఓ జె.జయరామయ్య, అలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు దంపతులు, కౌన్సిలర్, ఆలయ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, ప్రముఖులు పాల్గొన్నారు. అదేవిధంగా పానగల్లు, వాడపల్లిలోని లక్ష్మీనరసింహ, మిర్యాలగూడ, దేవరకొండ ప్రాంతాల్లోని వేంకటేశ్వస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కల్పించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

త్రిపురారం: వైకుంఠ ద్వారం దర్శనం చేసుకుంటున్న సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డికవిత దంపతులు

నకిరేకల్ : వేంకటేశ్వర స్వామి ఆలయంలో విష్ణుభగవానుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ కందాల శోభారాణిశ్రీనివాస్‌రెడ్డి

చిట్యాల : నేరడలో స్వామివారికి హారతి ఇస్తున్న మహిళలు

కొండమల్లేపల్లి: వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మాల్: గొడకొండ్ల వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు

దామరచర్ల: ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

అడవిదేవులపల్లి : కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

తిరుమలగిరి(సాగర్): భగవద్గీత శ్లోకాల చదువుతున్న చిన్నారులు

ఎంజీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రేమ్‌సాగర్

రామగిరి, డిసెంబర్ 23 : నల్లగొండలోని ఎంజీయూ సైన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కొర్రెపల్లి ప్రేమ్‌సాగర్‌ను నియమిస్తూ వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డి శనివారం నియామక ఉత్తర్వులు అందించారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న అన్నపూర్ణ బుట్టి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా నియామకమైన ప్రిన్సిపాల్‌కు ఇన్‌చార్జి రిజిస్ట్రార్, ఓఎస్‌డీ అల్వాల రవి, డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ సెల్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటితో పాటు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం సైన్స్ కళాశాల వివిధ విభాగాల సహచార అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఆయనకు స్వాగతం పలికి పుష్పాగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించారు.

హాస్టల్స్ డైరెక్టర్‌గా దోమల రమేశ్

ఎంజీయూ డైరెక్టర్ హాస్టల్స్ అండ్ మెస్‌గా సైన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ కళాశాల కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దోమల రమేశ్‌ను నియమిస్తూ వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన డైరెక్టర్ ప్రేమ్‌సాగర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. రమేశ్ ఇప్పటికే వర్సిటీలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా, వర్సిటీ కంపిటెట్యూ సెల్ డైరెక్టర్‌గా పనిచేశారు.

నేడు దరస్తు పుస్తకావిష్కరణ

రామగిరి, డిసెంబర్ 23 : తెలంగాణ కథా సంకలనం 'దరస్తు' పుస్తకావిష్కరణ ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు నల్లగొండ కథా పాఠశాల కన్వీనర్ పెరుమాళ్ల ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నల్లగొండ ఎన్జీ కళాశాలలో 10గంటలకు నిర్వహించే కార్యక్రమానికి సుద్దాల అశోక్‌తేజ హాజరవుతున్నట్లు తెలిపారు. కావున కార్యక్రమానికి కవులు, రచయితలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్
- అలరించిన జిల్లా స్థాయి యువజనోత్సవం

యువజనోత్సవ పోటీల్లో నృత్యం చేస్తున్న యువతులు

రామగిరి, డిసెంబర్ 23 : ప్రతిఒక్కరూ విద్యతో పాటు వివిధ కళా రంగాల్లో ప్రావీణ్యం సాధించాలని, అందుకు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండలోని కేపీఎం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన 'జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2023'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులోని ప్రతిభ వెలికితీతకు ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు. డీఎస్‌డీఓ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఆయా అంశాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు జనవరి 6, 2024లో రాష్ట్ర స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపిస్తామన్నారు.

అనంతరం విద్యార్థులు, యువత జానపద నృత్యం గ్రూప్, జానపద నృత్యం సోలో, జానపద గానం గ్రూప్, సోలో అంశాల్లో నిర్వహించిన పోటీల్లో చేసిన అంశాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

విజేతలు వీరే..

	ప్రథమ	ద్వితీయం	తృతీయం
జానపద నృతం(గ్రూప్)	అనూష గ్రూప్	హాసినీ గ్రూప్	సద్గుణ గ్రూప్
జానపద నృత్యం(సోలో)	వేద శ్రీ	ఉజ్వల	హర్షిత
జానపద గానం (గ్రూప్)	పరమేశ్ గ్రూప్	శృతి గ్రూప్	-----
జానపద గానం (సోలో)	నాగ జ్యోతి	శ్రేష్ఠ చంద్ర	భువనేశ్వరి

ఆకట్టుకున్న చిన్నారుల ఫ్యాన్సీ షో

ఫ్యాన్సీ వేషధారణలో నల్లగొండ పబ్లిక్ స్కూల్ చిన్నారులు

రామగిరి, డిసెంబర్ 23 : జిల్లాకేంద్రంలోని నల్లగొండ పబ్లిక్ స్కూల్ నర్సరీ విద్యార్థులకు శనివారం నిర్వహించిన 'ఫ్యాన్సీ వేషదారణ'లో చిన్నారులు అలరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వివిధ వేషధారణల్లో తయారు చేసి తీసుకురాగా సందడిగా కనిపించారు. విద్యార్థులను పాఠశాల అధ్యక్షుడు జగిని భీమయ్య, కార్యదర్శి అమరేందర్ రావు, కోశాధికారి వెంకటరణాగౌడ్ అభినందించారు. వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుక

చిన్నారుల నాటిక ప్రదర్శన

రామగిరి, డిసెంబర్ 23 : నల్లగొండ సమీపంలోని జీ స్కూల్‌లో శనివారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవం, జీల్ ఫెస్ట్ ఆకట్టుకుంది. వేడుకల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ హాజరై మాట్లాడారు. ప్రస్తుతం మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులకు చదువుతో పాటు, విద్యతో పాటు క్రీడలు, సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించేలా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో పలు అంశాల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రముఖులు ఎదుళ్ల అంజిరెడ్డి, తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

రామగిరి : మాస్టర్ మైండ్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, శాంటాక్లాజ్ వేషధారణలో చిన్నారి

నమస్తే తెలంగాణ న్యూస్ నెట్‌వర్క్, డిసెంబర్ 23 :క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి ఒకరికొరు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొని ప్రభుత్వం అందించిన గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని శకుంతల ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకులకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు నూతన దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని క్రైస్తవుల మధ్య కేక్ కట్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం క్రైస్తవులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు బచేశారు.

పార్లమెంట్‌పై దాడికి హోంమంత్రి బాధ్యత వహించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అశోక్‌రెడ్డి

రామన్నపేటలో నల్ల బ్యానర్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట, డిసెంబర్ 23 : పార్లమెంట్‌పై దాడికి బాధ్యత వహించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలోని సుభాశ్ సెంటర్‌లో శనివారం వారు పార్టీ నాయకులతో కలిసి నల్ల బ్యానర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌పై దాడికి వివరణ కోరిన ప్రతిపక్ష ఎంపీలు 146మందిని సస్పెన్షన్‌కు గురి చేయడం వారి నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. పార్లమెంట్‌పై స్మోక్ క్యానర్లతో గందరగోళం సృష్టించేందుకు కారణమైన బీజేపీ ఎంపీని వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు. మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్‌రెడ్డి, మండల నాయకులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కల్లూరి నగేశ్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పంచాయతీ ఎన్నికలపై మాక్ పోలింగ్

ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న విద్యార్థులు

త్రిపురారం, డిసెంబర్ 23: మండలంలోని చెన్నాయిపాలెం జడ్పీహెచ్ఎస్‌లో శనివారం పంచాయతీ ఎన్నికలపై మాక్ పోలిం గ్ నిర్వహించారు. విద్యార్థులు పోటాపోటీగా ఎన్నికల్లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు హెచ్ఎ సైదిరెడ్డి తెలిపారు. నామినేషన్ స్వీకరణ కోసం గ్రేడ్-2 అధికారుల నియామకం, ఎన్నికల నిర్వహణకు నామినేషన్ స్వీకరణ సందర్భంగా 8 మంది నామినేషన్లు వేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఈ గుర్తులను పేపర్‌లో ముద్రించి విద్యార్థులకు వార్డు వారీగా ఎలా ఓటు వేయాలో రెండు గంటల పాటు శిక్షణ ఇచ్చారు. పోటీలో ఉన్న విద్యార్థులు ప్రచారం నిర్వహించారు. అనంతరం గెలిచిన అభ్యర్థులను ప్రకటించారు. సైదయ్య, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

పెండింగ్ సమస్యలపై వివరాలు ఇవ్వండి : ఆర్డీఓ

మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

పెద్దవూర, డిసెంబర్ 23: పెండింగ్ సమస్యల పై వివరాలు ఇవ్వాలని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్‌లో రిటర్నింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో జరిగే సమావేశానికి మం డలంలోని రెవెన్యూ పరిధిలో అన్ని పెం డింగ్ అంశాలను సమర్పించాలన్నారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ సమస్యలను పూర్తిచేయలని కోరారు. డీటీ శ్రీదేవి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జడ్పీటీసీ భారతి

త్రిపురారం, డిసెంబర్ 23: అల్వాల్‌పాడు-మాటూరు గ్రామాల్లో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో త్రిపురారం జడ్పీటీసీ భారతీభాస్కర్ నాయక్ ప్రస్తావించారు. నాలుగేండ్ల క్రితం నిర్మాణ పనులు ప్రారంభించారని తెలిపారు. ఇప్పటికీ బ్రిడ్జి పనులు పూర్తి కాలేదని అన్నారు. దీంతో మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, త్రిపురారం మండలాలకు వెళ్లే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయరు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ, పీఆర్ అధికారులు చొరవ తీసుకొని బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు.